News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :195 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 21, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత

పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని వివరాలు 2లో..

# పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదు

దాన్ని అమలు తీరుపైనే ఆందోళన కలుగుతుంది

సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

పోలీసుల చర్యలపై విచారణ కమిటీ ఏర్పాటు



సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విధానం వల్ల పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదని పేర్కొంది. 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించడాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ తీసుకొచ్చిన విధానం వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదని, అయితే దానిని అమలు చేస్తున్న తీరుపైనే పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనాలతో కూడిన సుప్రీం ధర్మాసనం వివరాలు 2లో..

# నైజీరియాలో ఘోర ప్రమాదం

సోకోటో రాష్ట్రంలో పడవ బోల్తా

40 మంది చిన్నారులు మృతి

మరో 30 మంది కోసం గాలింపు



వాయవ్య నైజీరియాలోని సోకోటో రాష్ట్రంలో పడవ బోల్తా పడింది. అధిక లోడుతో వెళ్తున్న బోటు మునిగిపోవడంతో పదుల సంఖ్యలో ప్రయాణికులు గల్లంతయ్యారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 40 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. స్థానిక గజ ఈతగాళ్లు మృతుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. జాతీయ అంతర్గత జలమార్గాల అథారిటీ ఏరియా మేనేజర్ అబ్దుల్కాదిర్ యూసుఫ్ ఈ విషయాన్ని అంతర్జాతీయ మీడియాతో ధ్రువీకరించారు."ఈ ప్రమాదంలో ఇప్పటివరకు సుమారు 40 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీసినట్లు ప్రాథమికంగా ధ్రువీకరిస్తున్నాం" అని యూసుఫ్ అన్నారు. వివరాలు 2లో..

# పథకాలకు చట్టబద్ధత ఏంటి?

- ప్రజాధనం చెల్లింపుల వ్యవహారంలో స్పష్టతేది?
- పరిహారం అందక కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు
- సంక్షేమ పథకాలకు న్యాయస్థానం వ్యతిరేకం కాదు
- చెల్లింపుల్లో ప్రాధాన్యం ఉండాలన్నదే మా విధానం
- పథకాల అమలుపై రాష్ట్ర హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- దీనిపై సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉందన్నకోర్టు




నిధుల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకోవడానికి కోర్టుకు ఆసక్తి లేదని, అయితే ప్రజాధనం చెల్లింపుల వ్యవహారంలో ప్రభుత్వానికున్న ప్రాధాన్యాలేమిటో తెలియాల్సిన అవసరం ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఓవైపు ఉన్న ఎకరా, అరెకరాను ప్రభుత్వానికిచ్చి పరిహారం కోసం సన్నకారు రైతులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు సంక్షేమ పథకాలకు చెల్లింపులు చేస్తున్నారని పేర్కొంది. సంక్షేమ పథకాలకు కోర్టు వ్యతిరేకం కాదని, ప్రజాధనం చెల్లింపుల్లో ప్రాధాన్యం ఉండాలన్నదే తమ ఉద్దేశమని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రుణాలు చేసి మిగతా 2లో..



రాజీవ్ జయంతి సందర్భంగా

# కాంగ్రెస్ నివాళి

వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం

ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు మిగతా 2లో..

# మంత్రి పొంగులేటి భారీ అవినీతి

- భూభారతి, 22ఏలో అక్రమాలు!!
- సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా?..
- లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా?
- చర్చకు సవాల్ చేసిన బీజేపీ నేత ఏలేటి
- తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది
- నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత
- పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా వివరాలు 2లో..




## తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు వివరాలు 2లో..

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు

అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, వివరాలు 2లో..

# అర్ధరాత్రి బావిలోకి దూసుకెళ్లిన కారు

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు



చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శ్రీనివాసరెడ్డి అక్రమాస్తులు వందకోట్లు

- ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి
- అడ్మిన్ శ్రీనివాసరెడ్డి నివాసంలో సోదాలు
- అరెస్ట్ చేసిన ఎసిబి అధికారులు



అక్రమాస్తుల కేసులో ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డిని రంగారెడ్డి ఏసీబీ అధికారులు మిగతా 2లో..

## ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలోలేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమీ అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్నవారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పులు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పుడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు. ఎపిలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది. ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంత ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్ధాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయార వుతోంది. నితిన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పుకోవడానికి ఎప్పుడూ మోడీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పుడూ చెప్పలేదు. ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.

### రాజీవ్ జయంతి సందర్భంగా
# కాంగ్రెస్ నివాళి

మొదటిపేజీ తరువాయి..

నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

# పథకాలకు చట్టబద్ధత ఏంటి?

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమ పథకాలను అమలు చేస్తారా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భూ సేకరణలో భూమిని కోల్పోయిన బాధితులు కోర్టు ధిక్కరణ కేసులు వేస్తున్నారని, అధికారులు కోర్టులకు వచ్చి చెల్లింపులకు నిధుల కొరత ఉందని చెబుతున్నారని తెలిపింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తీసుకువచ్చి ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వెచ్చించవచ్చంది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే



తొలగించాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉందంటూ గురువారానికి వాయిదా వేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించి ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ పిటిషన్ విచారణార్హం కాదని, ప్రభుత్వం నుంచి తప్పు ఉంటే పిటిషన్‌ల ద్వారా నిలదీయవచ్చని, ఇది బాల్య వివాహాలను అరికట్టడానికి, బాలికా విద్యను ప్రోత్సహించడానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకమన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమల్లో ఉన్నాయన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ పథకాల అమలుకు చట్టబద్ధత గురించి చెప్పాలని, ప్రభుత్వ జీవోలు, ఆర్థిక శాఖ అనుమతులు సరిపోతాయా అంటూ ప్రశ్నించగా అదనపు ఏజీ సమాధానమిస్తూ పథకం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారని, దాన్ని శాసనసభ ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పిటిషనర్ వాదనలు వినిపిస్తూ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా నిధులు వినియోగించరాదన్నారు. ఏఏజీ వాదనలు కొనసాగిస్తూ కౌంటరు దాఖలు చేశామని, ప్రస్తుతం పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై సమగ్ర కౌంటర్ దాఖలు చేస్తామని, స్టే ఎత్తివేయాలని కోరగా న్యాయమూర్తి స్పందిస్తూ దీనిపై సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉందంటూ విచారణను నేటికి వాయిదా వేశారు.

## శ్రీనివాసరెడ్డి అక్రమాస్తులు వందకోట్లు

మొదటిపేజీ తరువాయి..

గురువారం అరెస్ట్ చేశారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరికాసేపట్లో శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు. ఈ సందర్భంగా అతడి ఆస్తులకు సంబంధించిన ప్రెస్ నోట్‌ను ఏసీబీ అధికారులు విడుదల చేశారు. శ్రీనివాస్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు మరో ఐదు ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు జరిపిందని వివరించారు. ఈ సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, బంగారం, బ్యాంక్ బ్యాలెన్స్ గుర్తించినట్లు తెలిపింది. కర్మన్‌ఘాట్‌లో రెండు రెసిడెన్షియల్ ఎ÷-లాట్లు.. వీటి విలువ రూ.2.63 కోట్లు ఉంటుందని పేర్కొంది. అలాగే కర్మన్‌ఘాట్‌లో ఉ?3 పెంట్‌హౌస్.. దీని విలువ రూ.1.61 కోట్లు ఉంటుందని చెప్పింది. యాచారం మండలం నల్లవెల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు వివిధ ప్రాంతాల్లో 8 ఓపెన్ ఎ÷-లాట్లు ఉన్నట్లు గుర్తించామని వివరించింది. నరేంద్ర బార్ అండ్ రెస్టారెంట్‌లో రూ.86 లక్షల పెట్టుబడి పెట్టినట్లు ఈ సోదాల్లో గుర్తించామని పేర్కొంది. ఈ సోదాల్లో రూ.4 లక్షల నగదు, బ్యాంక్‌లో రూ.8.60 లక్షల బ్యాలెన్స్ ఉందని స్పష్టం చేసింది.క 680 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. నాలుగు ఫోర్ వీలర్లు, మూడు టూ వీలర్లు.. మొత్తం 7 వాహనాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ వాహనాల విలువ సుమారు రూ.59 లక్షలు ఉంటుందని పేర్కొంది. ఇంట్లో రూ.11 లక్షల విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని.. వాటిని సీజ్ చేశామంది. బ్యాంకులో 46 తులాల బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకున్నట్లు గుర్తించారు.
÷-రీనివాస్‌రెడ్డి ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.6.87 కోట్లు ఉందని.. బహిరంగ మార్కెట్లో వీటి విలువ వందల కోట్ల రూపాయిలు ఉంటుందని అంచనాకు వచ్చినట్లు తెలిపింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఏసీబీ వివరించింది. గతంలోనూ.. 2009లో శ్రీనివాస్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తులు కేసు నమోదు చేసినట్లు గుర్తు చేసింది. అప్పట్లో మహేశ్వరం మండలంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారని ఏసీబీ అధికారులు వివరించారు.



# మంత్రి పొంగులేటి భారీ అవినీతి


మొదటిపేజీ తరువాయి..

తన సవాల్‌పై చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఫీనిక్స్, రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థలకు భూ బదలాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. పొంగులేటి వచ్చి వివరణ ఇచ్చే వరకు తాను కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా? లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు.
అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఎవరొచ్చినా సరే తన వద్ద ఉన్న ఆధారాలను అందిస్తానని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

మొదటిపేజీ తరువాయి..

ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ÷ాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే



స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి' అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయపడింది. "త్రిభాషా విధానంపై విద్యార్థులకు ఉన్న సమస్యలలో కొన్నింటిని పునఃపరిశీలించాలి. ఎప్పటికైనా త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాల్సిందేనన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందులో తప్పు కూడా ఏమీ లేదు. కానీ త్రిభాషా విధానం అమలులో ఎదురవుతున్న ఆటంకాలు, సమస్యలకు పరిష్కారం కనుక్కోవడంపై దృష్టి సారించాలి. అందుబాటులో ఉన్న భాషా ఎంపికలకు సంబంధించి తగిన మానవ వనరుల వ్యవస్థను ఎలా నిర్మించాలనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలలో ఒకటి. ఒకవేళ ఆరో తరగతిని త్రిభాషా విధానానికి ప్రారంభ దశగా ఎంచుకున్నట్లయితే ఈ ఏడాది ఆరో క్లాస్ విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పించాలి. వచ్చే ఏడాది నుంచి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాలి. అంతేకాకుండా ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా? లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా? అనే విషయాన్ని కూడా పునరాలోచించాలి." అని కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికు ధర్మాసనం తెలిపింది. ఇంగ్లీష్‌ను మాతృభాషగా పరిగణించాలా? విదేశీ భాషగా పరిగణించాలా? అనేది కూడా ఒక ఆందోళనకరమైన అంశమని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం తరఫున, సీబీఎస్ఈతో పాటు ఇతర విద్యా బోర్డులలో ఏం జరుగుతుందో కూడా మీరు (కేంద్రం తరఫున వాదిస్తున్న ఐశ్వర్య భాటినుద్దేశించి) గమనించాలని కోరింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానం అమలు సముచితంగా జరిగేలా చూసుకోవాలని సూచించింది. ఈ విషయంలో పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడాలని తాము కోరుకోవడం లేదన్నారు. జులై 1 నుంచి 9వ తరగతి విద్యార్థులు రెండు భారతీయ భాషలతో సహా మొత్తం మూడు భాషలను తప్పనిసరిగా అభ్యసించాలన్న సీబీఎస్ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ ప్రారంభంలో కొంతమంది పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఆనంద్ గ్రోవర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశం మూడు భాషలకు సంబంధించినదని, తమ ఆందోళన ప్రధానంగా ఆరో తరగతి విద్యార్థుల గురించేనని ధర్మాసనానికి తెలిపారు. 6– 8వ తరగతుల వరకు పాఠ్యప్రణాళికను రూపొందించే అధికారం లేదా పరిధి సీబీఎస్ఈకి లేదని, ఆ బాధ్యత ఎన్‌సీఈఆర్‌టీకి ఉంటుందని పేర్కొన్నారు. త్రిభాష బోధన కోసం అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండాలని గ్రోవర్ అన్నారు. "సీబీఎస్ఈ ఏదైనా భాషను ప్రవేశపెడుతున్నట్లయితే ఉపాధ్యాయుల కోసం కూడా ప్రణాళిక కలిగి ఉండాలి. అది వారి బాధ్యతే. పాఠశాలలు తప్పులు చేస్తే వాటిని నిలదీస్తాం. సీబీఎస్ఈ 23 భాషల ఎంపిక అవకాశాలను కల్పించింది. ప్రాంతీయ భాషల పట్ల మనకు ఎలాంటి న్యూనతా భావం ఉండకూడదు. ఇతర భాషల మాదిరిగానే మనం ఈ భాషలన్నింటినీ గౌరవించాలి. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొన్ని సందేహాలు కలగడం సహజం. త్రిభాషా విధానం అమలులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సిఫార్సులు చేయడానికి, పరిష్కారాలను కనుగొనడానికి మేమే స్వయంగా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తాం. లేదంటే ప్రభుత్వాన్ని ఒక కమిటీని ఏర్పాటు చేయమని కోరుతాం." అని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలకు కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి బదులిచ్చారు. తాము విద్యార్థులకు సాధ్యమైనంత మద్దతు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో వేలాది మంది నిపుణులను సంప్రదించినట్లు పేర్కొన్నారు. "దేశంలోని విద్యా బోర్డులలో సీబీఎస్ ఒకటి. మొత్తం 7.5 లక్షల పాఠశాలల్లో సుమారు 33,000 స్కూల్స్ దీని పరిధిలో ఉన్నాయి. దేశంలోని పాఠశాలల్లో సుమారు 4.45 శాతం సీబీఎస్ఈ పాఠశాలలే. వీటిలో 99.19 శాతం పాఠశాలలు ఇప్పటికే రెండు స్థానిక భాషల విధానాన్ని పాటిస్తున్నాయి. భాష అనేది ఒక సంస్కృతికి వాహకం." అని ఐశ్వర్య పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య భాటి 'స్థానిక' అనే పదం వాడడంపై తనకు వ్యక్తిగతంగా తీవ్ర అభ్యంతరం ఉందని న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. ఈ పదంలో వలసవాద ఛాయలు ఉన్నాయని, అందుకు బదులుగా దేశీయ అనే పదాన్ని వాడాలని సూచించారు. విధాన రూపకర్తలు తాము ఉపయోగించిన పదాల పట్ల స్పృహతో ఉండాలని అభిప్రాయపడ్డారు.
మరోవైపు నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా చలో పార్లమెంట్ చేపట్టిన ఆందోళనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఐదుగురు సభ్యులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయమాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయించింది.

## బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా మీర్జా ఫఖ్రుల్

మొదటిపేజీ తరువాయి..

సాధించారు. ఆయన ప్రత్యర్థి, 11 పార్టీల ప్రతిపక్ష కూటమి మద్దతుతో బరిలోకి దిగిన ఒలీ అహ్మద్‌కు 88 ఓట్లు వచ్చాయి. అయితే దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్ అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. బంగ్లాదేశ్ ఎన్నికల ప్రధాన కమిషనర్ ఏఎస్ఎం నాసిర్ ఉద్దీన్ పర్యవేక్షణలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. మొత్తం 343 మంది పార్లమెంట్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎన్నికల ప్రధాన కమిషనర్ ఆలంగీర్‌ను విజేతగా ప్రకటించారు.

## ధాన్యం బకాయిల ఎగవేత

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం.. హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళ్లు?మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

## నైజీరియాలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

వెలికితీసినట్లు ప్రాథమికంగా ధ్రువీకరిస్తున్నాం" అని యూసుఫ్ అన్నారు. జఅయితే ప్రయాణికులు గురువారం వరి నాట్లు వేయడానికి లేదా కోత కోయడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్పినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 70 మంది దాకా ఉన్నట్లు సమాచారం. అధిక లోడుతో వెళ్తుండడమే ప్రమాదానికి కారణం అని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.
మరోవైపు కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. సంబూరు కౌంటీలోని మౌంట్ ఒలోలోక్వే సమీపంలో బుధవారం ఉదయం పర్యాటక హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లో ఉన్న ఏడుగురూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు అమెరికన్లతో పాటు ఈక్వెడార్ నేషనల్ ఇంటెలిజెన్స్ సెంటర్ డైరెక్టర్ జనరల్ మిషెల్ సెన్సి-కొంటుగి, ఆయన భార్య స్టెఫానీ హెల్లిహాన్ ఉన్నారు. యూరోకాప్టర్ ఈసీ130 బీ4 హెలికాప్టర్ లోయిసాబా కన్జర్వెన్సీ నుంచి ఎవాసో న్యిరో ప్రాంతం వైపు వెళుండగా హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రాంతం సఫారీ, వన్యప్రాణుల వీక్షణకు ప్రసిద్ధి చెందింది. పర్యాటకులను తీసుకెళ్లే ఈ హెలికాప్టర్ మౌంట్ ఒలోలోక్వే సమీపంలో ఉదయం సుమారు 9.13 గంటలకు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. కెన్యా విమాన ప్రమాద దర్యాప్తు అధికారులు ఇప్పటికే విచారణ చేపట్టారు. హెలికాప్టర్ ఎందుకు కూలిపోయిందనే విషయంపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి గురైన హెలికాప్టర్‌ను లేడీ లోరీ హెలికాప్టర్స్ సంస్థ నిర్వహిస్తోంది. లగ్జరీ సఫారీ సంస్థ ఒబియాండ్‌కు చెందిన అతిథులు ఇందులో ప్రయాణిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం కొండలు, కఠినమైన భూభాగంతో ఉండటంతో సహాయక, గాలింపు చర్యలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కెన్యా రెడ్‌క్రాస్ తెలిపింది. అంతేకాకుండా ప్రమాద స్థలంలో మంటలు చెలరేగడంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకోవడం మరింత కష్టమైందని వెల్లడించింది. ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్ మిషెల్ సెన్సి-కొంటుగి, ఆయన భార్య స్టెఫానీ హెల్లిహాన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. అంతే కాకుండా వారి ఎగ్జిక్యూటివ్ జోస్ సువారెజ్ కూడా మృతుల్లో ఉన్నారని గుర్తించారు. ఈక్వెడార్ అధ్యక్ష కార్యాలయం సెన్సి-కొంటుగి కుటుంబానికి సంతాపం తెలిపింది. మరోవైపు, ఐదుగురు అమెరికన్ పౌరులు మృతి చెందినట్లు అమెరికా విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. మృతుల కుటుంబాలకు సహాయం అందించేందుకు అమెరికా రాయబార కార్యాలయం కెన్యా అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారు లేరని అధికారులు స్పష్టం చేశారు.

## సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 20.వలిగొండ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవు పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తాలో విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన్నారు.మీడియా ద్వారా నాయకులు మాట్లాడుతూ,రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో కంప్యూటర్, టెలికాం,రంగాలకు ఊతమిచ్చి దేశాన్ని ఆధునీకత వైపు నడిపించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని, మీడియా ద్వారా మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు ఎక్స్ ఎంపీపీ నూతి రమేష్,జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి,మండల సర్పంచి ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, ఐటిపాముల రవీందర్, బత్తిని వరుణ్ ,చిలుముల సత్తిరెడ్డి,బొడిగ సాయిలు,ఉక్కుర్తి స్వామి, దుబ్బ దానయ్య,ఉలిపే మల్లేశం,రేఖల ప్రభాకర్,షెరిపోద్దిన్, తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ దవాఖానలో పండ్ల పంపిణీ



బోథ్. సి.కే న్యూస్బోథ్: స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి, ఐటీ విప్లవానికి ఆద్యుడు శ్రీ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని బోథ్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు నరసింహా దాస్ పాల్గొని రోగులకు పండ్లు అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఆధునిక సాంకేతికతకు, ఐటీ రంగ అభివృద్ధికి శ్రీ రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు, దేశ ప్రగతికి ఆయన అందించిన దూరదృష్టి ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొజ్జ సాయన్న, అచ్చుతానంద రెడ్డి, సన్నీ రెడ్డి, అబూద్, రహీమోద్దీన్, వార్డు మెంబర్లు ఉమ, గిరీష్, పద్మారావు, సంతోష్, సోహెల్, డాక్టర్ చైతన్యతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.ద

## బోథ్ పట్టణంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



బోథ్.సికె. న్యూస్ ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గారు హాజరయ్యారు.

ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సోయం బాపూరావు గారు మాట్లాడుతూ, దేశ ఐక్యత, సమగ్రత కోసం పాటుపడిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేయాలనే ఆలోచనతో దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని దూరదృష్టితో కూడిన నిర్ణయాలు తీసుకున్న గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి, సాంకేతిక రంగం పురోగతికి బాటలు వేసిన దూరదృష్టి కలిగిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, రాజీవ్ గాంధీ జయంతి ప్రతి ఒక్కరిలో నూతన స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజీవ్ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, అధికార ప్రతినిధి పసుల చంటి, చట్ల ఉమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సర్పంచ్‌లు కుర్మే అన్నపూర్ణ మహేందర్, నారాయణ, పెందూర్ పృధ్వీరాజ్, బోథ్ ఉపసర్పంచ్ విజయలక్ష్మి, మేరుగు దాస్, బొజ్జ సాయన్న, మొహమ్మద్ అబూద్, మల్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన గాంధీ చౌరస్తాలో రాస్తారోక్ ఎస్సై హామీతో ఆందోళన విరమించుకున్న విద్యార్థులు





ఆగస్ట్ 20 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు గురువారం నాడు పాలిటెక్ని కాలేజీ నుంచి ర్యాలీగా బయలుదేరి చేగుంట గాంధీ చౌరస్తా వద్ద రోడ్డుపై బఠాయించి జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మూడో రోజూ ఆందోళనలను ఉధృతం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి స్కీమ్, స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల మద్దతుతో చేగుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించిన విద్యార్థులు, విద్యార్థినులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. పాలిటెక్నిక్ విద్యను ఐటీఐ, ఇతర స్కిల్ డెవలప్‌మెంట్ విభాగాలతో కలపడం ద్వారా జూనియర్ ఇంజనీర్ హోదా కోల్పోయి విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందని, ఈసెట్ ద్వారా బీటెక్ ఉన్నత విద్యలోకి ప్రవేశించే లాటరల్ ఎంట్రీ అవకాశాలు పూర్తిగా గల్లంతవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే విలీన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ స్వతంత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో రంగంలోకి దిగిన చేగుంట పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో పౌష్టికాహార లోప నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు సర్పంచ్ జడ ప్రమీల పరిశీలించారు .

పేద మధ్యతరగతి పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమలు చేయటం పట్ల వారు హర్షం ప్రకటించారు .

చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ ఎక్స్ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు ఇన్చార్జులు ఆలస్యం బసవయ్య ఎస్కే కాసిం బందెల నాగార్జున నెల్లూరు కోటేశ్వరరావు సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు అప్పారావు సింగారపు ఆదినారాయణ అచ్చయ్య శ్యాంసుందర్ ఉపేందర్ కాకర్ల బాబు తదితరులు పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దుకు 23న చలో హైదరాబాద్




, బజార్హత్నూర్ సీకే న్యూస్: బజార్హత్నూర్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ ప్రక్రియ కోసం డిమాండ్ చేస్తూ హైదరాబాద్23న టీఎస్ సి పీఎస్ ఈయూ నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ విజయవంతం చెయ్యాలని టీ ఎస్ సి పి ఎస్ ఈ యూ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ పిలుపు ఇచ్చారు . ఈ మేరకు బజార్హత్నూర్ ఉన్నత పాఠశాలలో చలో హైదరాబాద్ గోడ పత్రికను మండల విద్యాధికారి బి. రాంకిషన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు. కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ జీఓ 653 ద్వారా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం, ఉపాధ్యాయ వర్గాల భవిష్యత్‌లో తీవ్ర అంధకారంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

2004 తర్వాత నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ చేసినా లేదా అకాల మరణం పొందినా సరైన ఆర్థిక ప్రయోజనాలు అందడం లేదని, ఉద్యోగుల కష్టార్జితాన్ని బహుళ జాతీయ సంస్థల్లో పెట్టుబడిగా పెట్టడం వల్ల వారి వృద్ధాప్యానికి భరోసా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సీపీఎస్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు లింగ రెడ్డి, భరత్, విజయ్ శేఖర్, సుకుమార్, సంతోష్, గంగామణి,అనిత,గంగాధర్, అమోల్, గంగారాం, కపిల్, జీవన్, జయవర్ధన్, హరికిరణ్, అభిలాష్, అర్జున్, మూతన్న, సంఘమిత్ర, పరమేశ్వరి, అనసూయ, కౌసల్య, పూజ, శ్రీగధరి తదితరులు పాల్గొన్నారు..

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

ఆదిలాబాద్ సి.కే న్యూస్ భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా నేడు ఢిల్లీలోని వీర్‌భూమి వద్ద ఆయనకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆడే గజేందర్ గారు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ గారి పాత్ర చిరస్మరణీయమని, యువతకు సాంకేతికతను చేరువ చేయడంతో పాటు దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని ఆడే గజేందర్ గారు పేర్కొన్నారు



రాజీవ్ గాంధీ గారి ఆశయాలు, సద్భావన, దేశ సమగ్రత, సామాజిక ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## బోత్ నియోజకవర్గంలో పలు ఆలయాలకు భారీగా నిధులు మంజూరు




అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారి సహకారంతో నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధి, నిర్మాణ పనులకు భారీగా నిధులు మంజూరయ్యాయి. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

**మంజూరైన నిధుల వివరాలు:**

గుడిహాత్నూర్ మండలం -- మంకాపూర్: పోచ్చమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరు.

బోత్ మండలం -- నక్కల్వాడ: హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 35 లక్షలు మంజూరు.

నేరడిగొండ మండలం -- లింగట్ల గ్రామపంచాయతీ పరిధిలోని గోండుగూడ: హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరు.

సోనాల మండలం -- మామిడిగూడ: శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరు.

మొత్తం రూ. 71 లక్షల నిధులతో నియోజకవర్గంలోని పలు ఆలయాల నిర్మాణ, అభివృద్ధి పనులకు మీరూ గారు ప్రత్యేక చొరవ చూపి మంజూరు చేశారు.

మంజురైనా ఆలయాలు రెండు రోజుల్లో టెండర్ పనులు మొదలు అవుతాయి .

ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గారి సేవలను గ్రామస్థులు అభినందించారు.

## రైతు వేదికలో డిజిటల్ క్రాప్ సర్వేపై వాలంటీర్లకు శిక్షణ



ఆగస్టు 20 (సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్) పంటల నమోదు ప్రక్రియపై వాలంటీర్లకు గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ డైరెక్టరేట్, కమిషనరేట్ కార్యాలయాల నుంచి ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. ప్రతి రెవెన్యూ గ్రామానికి నియమితులైన వాలంటీర్లు స్వయంగా పంట పొలాల వద్దకు వెళ్లి సర్వే నంబర్ల వారీగా పంటల ఫొటోలు తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా నమోదు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) మాధవి, కళ్యాణి, రేణుక, దివ్య, రమణ, సంబంధిత వాలంటీర్లు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ పునాది

- రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ శ్రేణులు
- జైరామ్ తండా పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ
- రాజీవ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి-డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్
- రాజీవ్ గాంధీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం: పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు - పి.మహిపాల్ రెడ్డి




సికే న్యూస్ ప్రతినిధి పెద్దేముల్,ఆగస్టు 20:ఆధునిక భారత నిర్మాణంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ అన్నారు. పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందూరు గ్రామంలో గురువారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జైరామ్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, కాంపాస్ బాక్సులను అందజేశారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చి విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక పరిపాలనను బలోపేతం చేయడానికి పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రాధాన్యత కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు సాగాలని సూచించారు.

పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడంతో పాటు సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆలోచనలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు గోపాల్, ఏ-బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు, సర్పంచుల సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ వెంకట్, సీనియర్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, రియాజ్, నర్సింలు, జగన్, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు సురేష్, రాములు, యువ నాయకులు మహేష్, శ్రావణ్, హర్షవర్ధన్, శాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాజీవ్ గాంధీకి నివాళు లర్పించారు.

## గ్రామ కమిటీల నియామకంతో పార్టీకి పటిష్టమైన పునాది

- బూత్ స్థాయి నుంచే కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి: జాదవ్ ధారాసింగ్ నాయక్
- గ్రామస్థాయి కమిటీలతో కాంగ్రెస్‌కు మరింత బలం: మహిపాల్ రెడ్డి



సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 20:బూత్, గ్రామ స్థాయి కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

పెద్దేముల్ మండలంలోని జైరామ్ తండా, ఇందూరు గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బూత్, విలేజ్ కాంగ్రెస్ కమిటీల నియామక ప్రక్రియను డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ పరిశీలించారు. నూతనంగా నియమితులైన బూత్, గ్రామ కమిటీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యకలాపాలు గ్రామస్థాయి నుంచి బలోపేతం కావాలంటే బూత్ కమిటీల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ...

పెద్దేముల్ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కమిటీల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. బూత్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చురుకైన కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తూ పార్టీని మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు గోపాల్, ఏ-బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు, సర్పంచుల సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్, గ్రామ సర్పంచ్ వెంకట్, సీనియర్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, రియాజ్, నర్సింలు, జగన్, శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచులు సురేష్, రాములు, యువ నాయకులు మహేష్, శ్రావణ్, హర్షవర్ధన్, శాంత్, నరేష్ తదితర గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ రద్దు కోసం అధికారులకు వినతిపత్రం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు అధికారులకు వినతిపత్రం



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామంలో సుమారు 86 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (డంపింగ్ యార్డ్) ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు కొత్తూర్ తహశీల్దార్ మరియు షాద్‌నగర్ ఆర్డీవో గార్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం జారీ చేసిన +.వా.ౘ.చీశ.641, తేదీ 02-07-2026 ద్వారా సిద్దాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 252, 278, 361లోని భూమిని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సదుపాయాల కోసం వినియోగించేందుకు నిర్ణయం తీసుకున్న విషయాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో సిద్దాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, భూగర్భ జలాలు, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సమీపంలోని అటవీ ప్రాంతాలు, వన్యప్రాణులు, గ్రీన్ కారిడార్, గిరిజన ఆవాసాలు, విద్యా మరియు ఆధ్యాత్మిక సంస్థలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా సిద్దాపూర్ ప్రాంతంలో ఉన్న నూజూ న్రా+ పైప్‌లైన్ మరియు సెక్షనలైజింగ్ వాల్వ్ స్టేషన్ వంటి కీలక మౌలిక వసతుల భద్రతపై కూడా సమగ్ర అధ్యయనం నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇంత పెద్ద స్థాయిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సరికాదని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను నిలిపివేసి, సమగ్ర శాస్త్రీయ, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించి నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని నాయకులు అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ సర్పంచులు మిట్టు నాయక్, రమేష్, మాజీ ఎంపీటీసీ వడ్డె బాలయ్య, మాజీ కౌన్సిలర్ ప్రసన్నలత యాదయ్య, నాయకులు మిట్టు నాయక్, రవి కుమార్, బుచ్చిబాబు, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, కోట్య నాయక్, జంగయ్య, గోపి నాయక్, బిచ్య నాయక్, మోహన్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే పర్యటన



- ఉత్సవ విగ్రహాలుగా ఎంపీ ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీతోనే ఆదివాసిగూడెల అభివృద్ధి సాధ్యం
- మాజీఎంపీసోయంబాపూరావు

అదిలాబాద్ జిల్లా సి.కె న్యూస్ ప్రతినిధి

ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తున్నానని మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోయం బాపూరావు తెలిపారు

బోథ్ మండలంలోని పట్నాపూర్ (మేడిగూడ, డీప్ గూడ), నక్కలవాడ (లక్ష్మీపూర్, కొత్తపల్లి, రేండ్లపల్లి), బాబేరా (గురుదేవ్ నగర్, దేవనపల్లి, లేండి గూడ) గ్రామపంచాయతీల పరిధిలో పర్యటించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆదివాసి సంప్రదాయం ప్రకారం మంగళ హారతులతో, డోలు వాయిద్యాలతో గ్రామాల్లోకి ఆహ్వానించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశలలోరోడ్డు సౌకర్యం కల్పించాలని, నక్కలవాడ గ్రామానికి హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేయాలని అధికంగా వర్షం వస్తే వాగు ఉప్పొంగి ప్రవహించడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, కొత్తపల్లి, రేండ్లపల్లి రహదారి సమస్య పరిష్కరించాలని, పట్నాపూర్ గ్రామంలో తాగునీటి అవసరాల కోసం బోర్లు మంజూరు చేయాలని, కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పరిగణలోకి తీసుకొని ప్రజా పాలన అప్లికేషన్లు తీసుకోవాలని, గురుదేవ్ నగర్, దేవనపల్లి గ్రామస్తులు రహదారి సౌకర్యం కల్పిస్తూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విన్నవించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గారిని ఒప్పించి మరిన్ని ఇందిరమ్మ ఇల్లు అదనంగా తీసుకురావడానికి కృషి చేస్తానని, పెండింగ్లో ఉన్న రోడ్డు పనులను ప్రారంభించే విధంగా జిల్లా కలెక్టర్ ,ఐటిడిఏ పీఓ సంప్రదించి పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి కృషి చేస్తానని, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి నక్కలవాడ హై లెవెల్ బ్రిడ్జి అనుమతులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు, అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను గ్రామీణ స్థాయిలో మరింత సులభంగా లబ్ధిదారులకు అందే విధంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, సహకరిస్తానని హామీ ఇచ్చారు

ప్రతిపక్ష ఎంపీ ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలకు కొబ్బరికాయలు కొట్టడమే తప్పితే ప్రజల కోసం చేసేదిఏమీ లేదని దుయ్యబట్టారు, కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ రైతులకు అటవీ హక్కు పత్రాలు అందకుండా ఇబ్బంది పెడుతుందని, అటవీశాఖ అధికారులు ఆదివాసి రైతులను ఇబ్బంది పెట్టొద్దని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,బోథ్ మండల అధ్యక్షులు మెరుగు భోజన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్,సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి, నక్కలవాడ సర్పంచ్ అడప నవీన్ కుమార్, అందర్ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, పట్నాపూర్ సర్పంచ్ సుగుణ శంకర్, మాజీ వైస్ ఎంపీపీ లింభాజీ, ఇట్టేడి రాజు రెడ్డి, మహమ్మద్, జలపతి, గంగాధర్, మడవి లక్ష్మణ్, అనిల్, దేవిదాస్ చౌహాన్, సాయి, చౌహాన్ వినోద్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, కసిరె పోతన్న, దయాకర్, శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల అంజయ్య, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా నాయకులు తలంపుల రమేష్, అన్ని గ్రామాల పటేళ్లు, మహాజన్, దేవరీ, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులర్పించిన షాద్నగర్ ఎమ్మెల్యే

- యువత సాంకేతిక చరిత.. మా రాజీవ్ గాంధీ ఘనత.
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళి..
- ఆసుపత్రిలో రోగులకు సేవలు పండ్లు పంచిన ఎమ్మెల్యే..
- భారీ ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 20

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో నేటి యువత సాంకేతిక చరిత మా రాజీవ్ గాంధీ ఘనత.. భారతావనికి సరికొత్త సాంకేతిక దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొరియాడారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఫరూక్ నగర్ మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్షక భటులే భక్షకభటులై అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని పొట్టలో పెట్టుకున్న తరుణంలో పైలట్ గా స్వయం ఉపాధితో జీవనం గడుపుతున్న రాజీవ్ గాంధీ ప్రజల కోరికతో, పార్టీ కోరికతో రాజకీయాలకు వచ్చి ప్రధానమంత్రిగా అనతి కాలంలోనే సాంకేతిక విప్లవం తెచ్చి దేశానికి కొత్త దిశను చూపించాడని ప్రశ్నించారు. నేడు యువత జీవితంలో భాగంగా మారిన సెల్ఫోన్, కంప్యూటర్ వంటివి రాజీవ్ గాంధీ సాధించిన ఘనతలు అని కొనియాడారు. ఈరోజు గ్రామీణ ప్రాంతంలో కూలి పని చేసే వాళ్ళ దగ్గర కూడా సెల్ ఫోన్ ఉందని, అది మాజీ ప్రధాని రాజీవ్ వల్లనే సాధ్యమైందని అభినందించారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్, ఇబ్రహీం, పులిమామిడి శ్రీశైలం, ముబారక్ ఖాన్, ఖదీర్, చందు, అశోక్, కత్తి చంద్రశేఖర అప్ప, గడ్డం శ్రీనివాస్ యాదవ్, సింగపాగ అనిల్ గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ ఉప సర్పంచ్ సీతారాం, మంగలి శ్రీశైలం, జయప్రకాష్ గౌడ్, గుట్ట రాజు, సాదిక్, బీరప్ప, ఇసాక్, మాధవులు, తంగిడిపల్లి శంకర్, రవితేజ, మహేందర్, మంగ అశోక్, సాయి, చందులాల్ తదితరులు పాల్గొన్నారు



## శరవేగంగా సాగుతున్న స్మశాన వాటిక డ్రైనేజీ కాల్వ పనులు....





సికే న్యూస్ మల్దకల్ ఆగస్టు 20: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నీలిపల్లి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నీలిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని స్మశాన వాటికకు డ్రైనేజీ కాల్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక సర్పంచ్ డికె శ్రీదేవి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ పనులను గురువారం ప్రారంభించి, పర్యవేక్షించారు.

గత కొంతకాలంగా స్మశాన వాటిక పరిసరాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు, మురుగు నీరు నిలిచిపోయి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ డికె.శ్రీదేవి ఆంజనేయులు ప్రత్యేక చొరవ తీసుకుని, నిధులను మంజూరు చేయించి ఈ కాల్వ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ప్రజల అత్యవసర సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ డ్రైనేజీ కాల్వ నిర్మాణం పూర్తి అయితే స్మశాన వాటిక వద్ద నీటి నిల్వ సమస్య శాశ్వతంగా తొలగిపోతుందని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంభం నాగేశ్వరరావు మరియు వారి సోదరులు కంభం సత్యం ప్రధమ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ ఉపసర్పంచ్ అంబటి శరత్ కుమార్ , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి రమేష్, కంభం శేషయ్య, దేశబోయిన శ్రీనివాసరావు, కొల్లి నరసింహారావు (టీచర్), కంభం నాగేశ్వరరావు కుమారులు వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ఎడమ కాలువకు త్రాగునీరు వెంటనే విడుదల చేయాలి

- బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్



**గరిడేపల్లి న్యూస్** మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో ఈరోజు మండల తహసీల్దార్ స్రవంతి గారికి సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీరు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ గార కుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సాగర్ ఎడమ కాలువ కింద ఈ ప్రాంత గ్రామాలలో తాగునీటి కొరకు నీటిని విడుదల చేసి చెరువులు నింపాలనిపశువుల కొరకు తాగునీటిని వెంటనే విడుదల చేయాలని గారకుంట తండ గ్రామ రైతులుతో కలిసి వినతి పత్రం ఇచ్చారు అదేవిధంగా ఈ ప్రాంత రైతుల సౌకర్యార్థం కొరకు నెలకు పది టీఎంసీలు చొప్పున మూడు నెలల పాటు 30 టీఎంసీలు సాగర్ ఎడమ కాలువ కింద విడుదల చేయాలని వారు అన్నారు సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీరు ఇవ్వని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన సంఘ ఆధ్వర్యంలో అనేక రకమైన ధర్నాలు రాస్తారోకలు నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి అసెంబ్లీ కూడా ముట్టడి చేస్తామని వారు అన్నారు తక్షణమే సాగర్ ఎడమ కాలువ కింద త్రాగునీటి అవసరాల కొరకు నీటిని విడుదల చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గార కుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ మాజీ నీటి సంఘం డైరెక్టర్ వెంకట్రాం నాయక్ గ్రామ రైతులు పుల్ సింగ్ నాయక్ గాయకుడు నరసింహలాలు నాయక్ రత్తి రామ్ నాయక్ సైదా నాయక్ లింగ నాయక్ కాలా నాయక్ మహిళా రైతులు మంగతి నాగమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## దేశానికి గొప్ప స్ఫూర్తి రాజీవ్ గాంధీ.

- వారి అడుగు జాడల్లో నడవాలి,
- మండల అధ్యక్షులు నవీన్



**ఆగస్టు 20 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు, మండల అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ భారతదేశాన్ని సాంకేతిక పరంగా అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లి వ్యక్తి స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వారి పాత్ర ఎంతగానో భారతదేశానికి ఉపయోగపడింది అని పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ 82 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధిలో గురుతర బాధ్యత నిర్వహించారన్నారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన, కుటుంబం వారిది అన్నారు, ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు వారి త్యాగం అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, కుర్మ లక్ష్మి,కాషాబోయిన శ్రీనివాస్,బల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టి జిల్లా కార్యదర్శి జుకంటి రాజా గౌడ్, చేగుంట ఉపసర్పంచ్, చిన్నశివనూర్ ఉపసర్పంచ్ బోలా ప్రశాంత్,యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, రాజు, కాషాబోయిన మహేష్, నలిన్, ఇబ్రహీంపూర్ స్వామి, బిక్షపతి, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు,

## కొత్తగూడెంలో 22న జాబ్ మేళా

**రిలయన్స్ జియోలో 10 ఉద్యోగాలకు అవకాశం.. డిప్లొమా అభ్యర్థులకు ఆహ్వానం**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 20,** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలోని బాబు క్యాంప్, రామాలయం గుడి ఎదురుగా ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రిలయన్స్ జియో సంస్థలో నెట్‌వర్క్ డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ పోస్టులకు మొత్తం 10 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఈసీఈ, ఈఈఈ విభాగాల్లో డిప్లొమా పూర్తిచేసిన 2023, 2024, 2025, 2026 సంవత్సరాల ఫ్రెషర్స్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం అందనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలు ఆదిలాబాద్, బెల్లంపల్లి, కామారెడ్డి, ఖమ్మం ప్రాంతాల్లో నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో జాబ్ మేళాకు హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు రిలయన్స్ జియో మానవ వనరుల విభాగం 9391539320 నంబర్‌లో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# మృతదేహంతో కొత్తూరు పోలీస్ స్టేషన్ ముట్టడి చేసిన కుటుంబ సభ్యులు

- ఎఫ్ఐఆర్‌లో డ్రైవర్ పేరు ఏదీ?
- రోడ్డు ప్రమాదం కేసులో కొత్తూరు పోలీసుల తీరుపై కుటుంబ సభ్యుల ఆగ్రహం
- డ్రైవర్ మైనర్ అంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ
- మాజీ ప్రజాప్రతినిధి బంధువైనందుకే తప్పించే ప్రయత్నమా?
- పోలీసుల తీరుపై కుటుంబ సభ్యుల తీవ్ర అభ్యంతరం
- మృతదేహంతో పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు యత్నం
- పెద్దమ్మ తండా రోడ్డుపై అడ్డుకున్న పోలీసులు
- పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం.. ఉద్రిక్తత
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల హల్ చల్
- ఎఫ్ఐఆర్‌ను సక్రమంగా నమోదు చేసి న్యాయం చేయాలని డిమాండ్



**షాద్ నగర్ నియోజకవర్గ సి కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 20:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మండల పరిధిలోని చేగూరు రోడ్డు తిమ్మాపూర్ వద్ద గత శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బొగ్గుల సాయి గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదని ఆరోపిస్తూ మృతదేహంతో పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అయితే వారిని పెద్దమ్మ తండా రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు మోహరించి వారిని బలవంతంగా కట్టడి చేసినట్లు చేసినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం.. ప్రమాదానికి కారణమైన వ్యక్తి బాలానగర్ మండలంకు చెందిన ఓ మాజీ ఎంపీపీ కుమారుడని, అతను మైనర్ అని తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో "మైనర్ డ్రైవర్" పేరు నమోదు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. మాజీ ప్రజాప్రతినిధికి సంబంధించిన వ్యక్తి కావడంతోనే అతన్ని తప్పించే ప్రయత్నం చేశారని కొత్తూరు పోలీసుల తీరుపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

సాయి గౌడ్ మృతికి బాధ్యులైన వ్యక్తిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్‌ను సక్రమంగా నమోదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. తమ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సాయి గౌడ్ మృతితో కుటుంబంలో విషాదం నెలకొనగా, పోలీసుల తీరుపై కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు కొత్తూరు మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా ఈ కేసును రాజు చేసుకున్నందుకు సమీపంలోని మరో పోలీస్ స్టేషన్లో మకాం వేసినట్లు సమాచారశీ

## నాగులవంచలో ఘనంగా మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీజయంతి వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి .** నాగులవంచ గ్రామంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతికత, కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి విశేష కృషి చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. యువతలో నూతన ఆలోచనలు, నైపుణ్యాలను ప్రోత్సహిస్తూ దేశ ప్రగతికి బలమైన పునాదులు వేశారని అన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి, యువతకు ప్రజాస్వామ్య ప్రక్రియలో మరింత ప్రాధాన్యత కల్పించారని నాయకులు కొనియాడారు.

ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం , జోనల్ ఇంచార్జ్ అలస్యం బసవయ్య , నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్ , దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతిరావు , వెముల కృష్ణ , పడిశాల మైశయ్య ,సిరసాని రమణప్రసాద్ ,వార్డు మెంబర్లు,కంభం సునిత- శేషయ్య , గురిజాల జయకుమార్ , చెట్టిపోగు నరేష్ , నాయకులు నెల్లూరి రమేష్ , యల్లంపల్లి సతీష్ , తన్నీరు వెంకటేశ్వరరావు , నన్నాక నాగేశ్వరరావు, వంకాయలపాటి రమణ, అంబటి శ్రీను, ఐనాల నాగేశ్వరరావు , అంబటి వెంకటేశ్వర్లు ,అంబటి వినయ్ జొన్నలగడ్డ శ్రీను, మరికంటి వినొద్ , దేశబోయిన శ్రీనివాసరావు , మేకల నాగేశ్వరరావు , వేషాల సీతారాములు,కాకర్ల వెంకన్న,పడిశాల రాములు గార్లపాటి సుదర్శనరావు ,మల్లెపూల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూపా రెడ్డి హత్య ఘటనను ఖండిస్తూ శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో నిరసన నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు, యాజమాన్యం నిరసన




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : రూపా రెడ్డి హత్య ఘటనను ఖండిస్తూ నాగులవంచలోని శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

విద్యార్థుల్లో మానవత్వం, విలువలు, క్రమశిక్షణ, అహింస, పరస్పర గౌరవం వంటి సద్గుణాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. హింసకు విద్యా సంస్థల్లో ఎలాంటి స్థానం లేదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సభ్యులు ఈ. దివాకర్ రెడ్డి, వాహిని, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. "హింసకు దూరంగా ఉండాలి -- మానవతా విలువలను కాపాడాలి" అనే సందేశాన్ని ఈ సందర్భంగా అందించారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం చేసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 20:** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్, డిప్లొమా విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయం వల్ల వేలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్ విద్య అనేది ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందించే కీలకమైన మార్గమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. మూడు సంవత్సరాల డిప్లొమా పూర్తిచేసిన అనంతరం జుజజు ద్వారా దీ.ఀవఎష్ట్రలో లేటరల్ ఎంట్రీ పొందే అవకాశం విద్యార్థులకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.

"పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్యకు వెళ్లే మార్గాలను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వారి భవిష్యత్తుపై అనిశ్చితి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. జీవో 97 అమలుతో విద్యార్థుల డిప్లొమా విద్య, ఉన్నత విద్యా అవకాశాలు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై ఎలాంటి ప్రభావం ఉండబోతుందో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ ప్రత్యేకతను, డిప్లొమా విద్యకు ఉన్న గుర్తింపును, విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతీయకూడదని అన్నారు.

"విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా తీసుకునే ఏ నిర్ణయాన్నీ అంగీకరించేది లేదు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాలి కానీ, దాని ప్రత్యేకతను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం మాత్రం సరికాదు. విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే ప్రభుత్వం ముందుకు వెళ్లాలి" అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సూచించారు.

జీవో 97పై విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పాలిటెక్నిక్ విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలు, జుజజు--దీ.ఀవఎష్ట్ర లేటరల్ ఎంట్రీ, డిప్లొమా విద్యకు ఉన్న గుర్తింపు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు ఎలాంటి భంగం కలగకుండా స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

"విద్యార్థులకు అన్యాయం జరిగే ఏ నిర్ణయాన్నైనా ఉపేక్షించేది లేదు. పాలిటెక్నిక్ విద్యార్థుల హక్కులు, ఉన్నత విద్యా అవకాశాలు, భవిష్యత్‌ను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జీవో 97ను ఉపసంహరించుకోవాలి" అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

జీవో 97 రద్దు చేయాలని ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనలు చేపడుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఇకనైనా విద్యార్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.



## నూతన దంపతులకు సర్పంచ్ వీరబాబు ఆశీర్వాదం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన శ్రీ కొమ్ము ముక్కంటి--శ్రీమతి నిర్మల దంపతుల ఏకైక కుమార్తె అనూష వివాహం వినోద్‌బాబుతో గురువారం ఘనంగా జరిగింది. కొదుమూరు గ్రామంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11:20 గంటలకు పాస్టర్ రెవరెండ్ కే. అబ్రహం ఆధ్వర్యంలో నూతన దంపతుల పరిశుద్ధ వివాహ వేడుకను నిర్వహించారు.

వివాహ వేడుకకు తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై నూతన దంపతులను ఆత్మీయంగా ఆశీర్వదించారు. నూతన జీవితంలో అడుగుపెడుతున్న అనూష--వినోద్‌బాబులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ప్రేమానురాగాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ.. వివాహం అనేది రెండు మనసుల కలయికతో పాటు రెండు కుటుంబాల మధ్య అనుబంధాన్ని పెంచే శుభకార్యమని, నూతన దంపతులు పరస్పర అవగాహనతో, ఆప్యాయతతో జీవితాన్ని ఆనందంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

వివాహ వేడుకకు నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, గడ్డం శ్రీను, చాట్ల కృష్ణ, కొల్లి పుల్లయ్య, ఆర్ఎంపీ సుదర్శన్తో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న చేగుంట పాత్రికేయులు



**ఆగస్టు 20 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మ ఆలయం సమీపంలో నిర్మించిన సాయిరాం గౌడ్ గృహప్రవేశ మహోత్సవం గురువారం వేదమంత్రోచ్చారణల నడుమ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యక్రమానికి చేగుంట స్థానిక విలేకరులు సబ్బని శ్రావణ్ కుమార్, సిలువేరు ప్రకాష్ హాజరై గృహ యజమాని సాయిరాం గౌడ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాయిరాం గౌడ్ దంపతులకు శుభాభినందనలు తెలిపి వారికి అంతా శుభం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొని సాయిరాం గౌడ్ దంపతులకు అభినందనలు తెలిపారు.

## బోథ్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సి కే న్యూస్ ప్రతినిధి బోథ్:** బోథ్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం బోథ్‌లోని విశ్వవాణి చర్చిలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని 10 మండలాల నుంచి పాస్టర్లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్రైస్తవ సంఘాల ఐక్యత, ఆధ్యాత్మిక అభివృద్ధి, సువార్త వ్యాప్తి, సమాజ సేవ, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యాలుగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

నూతన కార్యవర్గంలో పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్‌ను గౌరవ బిషప్‌గా,

గౌరవ అధ్యక్షులు: రెవ.ఆర్ జెకర్యా, పాస్టర్ నెహెమ్యాను అధ్యక్షుడిగా, పాస్టర్ ప్రమోద్‌ను జనరల్ సెక్రటరీగా, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ హరీష్‌ను కోశాధికారిగా పాస్టర్ డి. నరేష్ జేకర్యాను . పాస్టర్ సునీల్‌ను ముఖ్య సలహాదారుగా, పాస్టర్ పాల్ రాజ్‌ను సలహాదారుగా నియమించారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పాస్టర్లు, సంఘ పెద్దలు, క్రైస్తవ నాయకులు అభినందనలు తెలిపారు. పాస్టర్లను, క్రైస్తవ సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రార్థన, సువార్త, యువత అభివృద్ధి, పేదలు, నిరుపేదలకు సహాయం, సామాజిక సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

గౌరవ బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ... పాస్టర్ల మధ్య ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడంతో పాటు సమాజ సేవ ద్వారా క్రీస్తు ప్రేమను ప్రజలకు చాటిచెప్పాల్సిన బాధ్యత ప్రతి క్రైస్తవ నాయకుడిపై ఉందన్నారు. నూతన కార్యవర్గం బోథ్ ప్రాంతంలో పాస్టర్ల ఐక్యతకు, క్రైస్తవ సంఘాల అభివృద్ధికి, యువతకు మార్గదర్శకత్వానికి, సామాజిక సేవకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక, నైతిక అభివృద్ధికి క్రైస్తవ సంఘాలు మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. "ఐక్యతలో సేవ -- ప్రేమలో నాయకత్వం -- క్రీస్తులో పరివర్తన" అనే స్ఫూర్తితో నూతన కార్యవర్గం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గ సభ్యుల సేవా ప్రయాణంలో దేవుని కృప, జ్ఞానం, బలం, మార్గదర్శకత్వం సమృద్ధిగా ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.ద

## పీజీ ఎంట్రెన్స్ లో, ఉత్తమ ర్యాంక్

- ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్లో సత్తా చాటిన, కొండ జ్యోతి.
- జ్యోతిని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాన యాదగిరి శాలువాతో సత్కరించారు,



**ఆగస్టు 20 (సీ కే న్యూస్) చేగుంట :**దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి పట్టణ కేంద్రానికి చెందిన, పద్మశాలి కుటుంబానికి చెందిన కొండ మంజుల శ్రీనివాస్, దంపతుల కుమార్తె, కొండ జ్యోతి తెలంగాణ రాష్ట్ర ఫలితాలలో పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ 5,వ ర్యాంక్ సాధించడంతో వారిని బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు సాన యాదగిరి, మర్యాదపూర్వకంగా వారిని శాలువతో సత్కరించారు,వారికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం యాదగిరి మాట్లాడుతూ చదువుకు మహిళలు పురుషులు చదువుపై పెద్ద చూపాలి ర్యాంకులపై, పేద నిరుపేద అనే తేడా లేకుండా చదువుకు ఏలాంటి అడ్డు కాదని చాటి చెప్పిన జ్యోతి పేద కుటుంబానికి చెందడం గర్వకారణం జ్యోతి ఆదర్శంగా తీసుకొని మహిళలు చదువుకు ఉన్నంత డబ్బు ఉన్నవారే పై చదువులు, ర్యాంకులు సాధిస్తారని అను కోవడం తప్పు అన్నారు, చదువుకోవాలని శ్రద్ధ ఉంటే ఎంత కష్టమైనా ఇష్టంగా చదివి విజయం సాధించవచ్చు అని నిరూపించిన కొండ జ్యోతి, అని తెలిపారు, జ్యోతి వారి తల్లిదండ్రులను అభినందించారు, ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తు రాజిరెడ్డి, నర్సింలు,బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పటిష్టమైన పోలీసు వ్యవస్థను అమలు చేయాలి

- వార్షిక తనిఖీలలో భాగంగా బోథ్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలన
- పోలీసు వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెరిగేలా విధుల నిర్వహణ చేపట్టాలి.
- ప్రజలకు సత్వర న్యాయం అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.
- అసంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపలి.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి** వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గురువారం బోథ్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ముందుగా పోలీసు సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ, అనంతరం సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. పరేడ్ యొక్క ఆవశ్యకతను వివరించి ప్రతి వారం తప్పనిసరిగా పరేడ్ నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందికి కేటాయించిన కిట్ సామగ్రిని పరిశీలించి, విధుల సమయంలో చక్కటి యూనిఫాం ధరించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. స్టేషన్‌లో నమోదైన రికార్డులు, కేసు ఫైళ్లు, ఇతర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, వర్టికల్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సీసీటీఎన్ఎస్‌లో ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆదేశించారు. కోర్టు మానిటర్ సిస్టం ద్వారా నిందితులు కోర్టులకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ వి.పి.ఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్టంగా నిర్మించుకొని, మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, పేకాట, గుడుంబా లాంటి వాటివి జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. పటిష్టమైన పోలీసింగ్ వ్యవస్థను సమాజంలో అమలు చేయాలని, విధులను పోలీసుల గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రతి బందోబస్తు నందు లాటిని తప్పకుండా వినియోగించాలని సూచించారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్లో నందు నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. పోలీసు విధులకు ఆటంకపరిచేలా పోలీసు గౌరవానికి, భంగం కలిగించేలా, కించపరిచేలా వ్యవహరించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని సూచించారు. విధుల పట్ల నిబద్ధత, నీతి, నిజాయితీతో వ్యవహరించాలని, అత్యవసర పరిస్థితుల్లో క్షణాల వ్యవధిలో స్పందించి సంఘటనా స్థలాలకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని తెలిపారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం, కీర్తి ప్రతిష్ఠలు పెరిగేలా విధులు నిర్వహించాలని, డయల్-100 సిబ్బంది ప్రతిరోజూ రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. స్టేషన్ రిసెప్షన్‌లో ప్రజల సమస్యలను బాధ్యతతో స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించి సమస్యలు పెద్దవి కాకముందే పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్తులు తప్పించుకోకుండా పటిష్టమైన దర్యాప్తు చేపట్టి కఠిన శిక్షలు పడేలా కేసులను బలోపేతం చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్ఐ వి పురుషోత్తం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చోడా ఇస్లాంపుర లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



- తనిఖీలలో 110 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో, 4 కార్లు, స్వాధీనం
- 150 మంది పోలీసు సిబ్బందితో తెల్లవారుజామున విస్తృత తనిఖీలు
- నంబర్ ప్లేట్ లేని, ఫేక్ నంబర్ ప్లేట్ కలిగిన 15 బైక్స్ స్వాధీనం
- గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మట్కా లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై హెచ్చరిక
- ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి, హెల్మెట్ ధరించాలి
- ఉట్నూర్ ఏఎస్పీ రూత్విక్ సాయి కొట్టే ఐపీఎస్

**ఆదిలాబాద్ జిల్లా సి.కే న్యూస్ ప్రతినిధి** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల నియంత్రణ, ప్రజలతో పోలీసుల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా గురువారం ఇచ్చోడ మండలంలోని ఇస్లాంపుర గ్రామం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాలు మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని తెల్లవారు జామున నుండి నిర్వహించినట్లు ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 110 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో, 4 కార్, స్వాధీనం చేసుకున్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చిన 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, గంజాయి సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, సరఫరా చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ రాయితీ (రాణా) బియ్యాన్ని కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా అక్రమంగా తరలించడం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత తెలియజేస్తూ కాలనీ మొత్తం కలిసికట్టుగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని తెలిపారు, నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు సిహెచ్ రమేష్, కె నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధునిక భారత నిర్మాత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ జయంతి వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ననక శ్రీనివాసరావు స్థానిక సర్పంచ్ లోయ ఉపేందర్ ఖమ్మం మార్కెట్ కమిటీ ఎక్స్ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల గోవిందరావు కూరపాటి కిషోర్ బందెల నాగార్జున ఆలస్యం బసవయ్య ఎస్కే కాసిం నెల్లూరి కోటేశ్వరరావు సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు పెంట్యాల అప్పారావు కర్రీ వెంకటేశ్వర్లు వడ్డే కృష్ణ దొడ్డ అచ్చయ్య ఎల్ శ్రీను పరశురాం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన దివ్యాంగులకు ప్రత్యేక సదరం క్యాంపులు




**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:** అర్హులైన దివ్యాంగులకు సదరం ధృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు ఆగస్టు 21, 22, 24 తేదీల్లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పీడీ డీఆర్‌డీఏ రామ మహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగస్టు 21న ఆర్థోపెడిక్ దివ్యాంగులకు, 22న ఆప్తాల్మాలజీ (కంటి సంబంధిత) దివ్యాంగులకు, 24న హియరింగ్ (వినికిడి సంబంధిత) దివ్యాంగులకు ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు సంబంధిత తేదీల్లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే క్యాంపులకు హాజరై, అర్హత మేరకు సదరం ధృవీకరణ పత్రాలు పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోలం వరుర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట పరికరాలు.....

**అందజేసిన సామ రూపేష్ రెడ్డి....**



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతిని ధి**
ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం ఈ అవసరాన్ని గుర్తించి యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో బేల మండలం కోలం వరుర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఆట పరికరాలను ఆయన అందజేశారు.ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేసి వారు మాట్లాడారు.విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకొని వెనుకబడిన గ్రామాలలో చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయ సహకార అందించి క్రీడల్లో ముందుకు తీసుకెళ్లాలని సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.క్రీడల్లో ఆసక్తి కనబరిచిన విద్యార్థుల మేధాశక్తి ఎంతో ఉత్సాహంగా పనిచేస్తుందని చదువుపై కూడా ఆ ఉత్సాహం ఉపయోగపడుతుందని తెలియజేశారు.రానున్న రోజుల్లోనే విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలు అందించేందుకు తాను ముందుంటారని తెలియజేశారు.ఇందులో గ్రామ సర్పంచ్ ఆత్రం సంతోష్,ఉప సర్పంచ్ భారత్,టిచర్ వినోద్,మాజీ సర్పంచ్ టేకం ఆయ్యూ,వార్డ్ మెంబర్ విజయ్,యువ నాయకులు విపిన్ టక్రే,నాయన్,తది తరులు ఉన్నారు

# బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గారు....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ....

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రములో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల నియోజకవర్గం లో ఒ టౌన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి గుడిసెలు ఉన్నవారికి లబ్ధిదారులు అర్హులైన వారి కి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , హాజరయ్యారు.....

ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడిసెలు ఉన్నవారికి లబ్ధిదారులు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ

గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలుగా వెళ్లేవారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వం తో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల చేయడం జరిగినది తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుంది.

ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.

గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. అందులో 2000 పైకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కావడం జరిగింది. రెండు విడత 2000 లో ఇందులో గుడిసెలు ఉన్నవారికి 500 ఇండ్లను కేటాయించడంతో మొదటి విడత 114 మందికి ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణంలో చేసుకోవాలి ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుంది. సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడుగూజా ఛైర్మెన్ తిమ్మారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి ,రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శంకర్, మాజీ ఆలయంబి ఛైర్మెన్ సతీష్, కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతోంపల్లి గ్రామ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం నెల పూజలో పాల్గొన్న

## గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :గద్వాల్ నియోజకవర్గం, మల్లకల్ మండలం నేతంపల్లి గ్రామంలోని శ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం బొడ్రాయి ప్రతిష్ఠ నెల పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టీజీ ఎస్ జీడి సి ఎఫ్ ఎల్ సరిత తిరుపతయ్య ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ పూజలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిసిసి జనరల్ సెక్రటరీ ఆత్మూరు లక్ష్మన్న అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడ్ శ్రీనివాస్ గౌడ్ మంగంపేట సర్పంచ్ వెంకటేష్, నేతోంపల్లి సర్పంచ్ వెంకటేష్ నాయక్ లక్ష్మన్న అయ్యప్ప ధోని ఆంజనేయులు , బోయ కిస్టన్నా మండల, జిల్లా స్థాయి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో బుజిరంపేట్ పాఠశాల ఘన విజయం



**సికె న్యూస్ కొల్చారం నర్సాపూర్** :మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజిరంపేట్ గ్రామంలో నిర్వహించిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుజిరంపేట్ విద్యార్థినులు అద్భుతమైన క్రీడా ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారు.

ఈ క్రీడా పోటీలలో బాలికల అండర్--14 మరియు అండర్--17 విభాగాల్లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్యంగా కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీలలో బుజిరంపేట్ పాఠశాల విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో, క్రమశిక్షణతో, క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు.

పోటీలలో ప్రారంభం నుంచే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బుజిరంపేట్ పాఠశాల బాలికలు తమ ప్రతిభను చాటుకుని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని విజేతలుగా నిలిచారు. ప్రత్యర్థి జట్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, సమన్వయం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఆడి అద్భుతమైన విజయాన్ని సాధించారు.

ఈ పోటీలలో రైలాపూర్ పాఠశాల ద్వితీయ స్థానాన్ని సాధించింది. బుజిరంపేట్ పాఠశాల విద్యార్థినులు సాధించిన ఈ విజయం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు మొత్తం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

క్రీడలు విద్యార్థులలో కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, పట్టుదల మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఈ విజయం మరోసారి నిరూపించింది. విద్యార్థినులు తమ ప్రతిభను క్రీడా మైదానంలో చాటుతూ, పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయం.

ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులు భవిష్యత్తులో మండల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించిన వారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు: సునీత

అధికారులు:యం ఇ ఓ బాలరాజ్, ఎంపీడీఓ

వ్యాయామ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది:

శేఖర్,రమాకాంత్,శ్రీనివాసులు,నరేందర్ రెడ్డ, రాజు కుమార్,లతీఫ్,రమేష్,సత్యనారాయణ,అనిత,మహిపాల్

# కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలి.

**విశాఖపట్నం, సి కె న్యూస్ ప్రతినిధి : ఆగస్టు 20:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రానున్న జీవీఎంసీ ఎన్నికల నిర్వహణకు అవసర మైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, చీఫ్ సిటీ ప్లానర్ ఏ. ప్రభాకర్ రావు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులతో ఎన్నికల ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే ఆదేశాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అనుగుణంగా జీవీఎంసీ ఎన్నికల ఏర్పాట్ల ప్రక్రియకు ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా జీవీఎంసీ వార్డుల విస్తరణ, డీలిమిటేషన్‌కు సంబంధించి అందుతున్న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల మేరకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని చీఫ్ సిటీ ప్లానర్, జోనల్ కమిషనర్లను ఆదేశించారు. అన్ని జోన్లలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారనే వివరాలను పక్కాగా నమోదు చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఓటర్ల జాబితాల్లో ఒక్క ఓటరు పేరు కూడా మినహాయింపు కాకుండా, ఏ ఒక్కరి పేరు పునరావృతం కాకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని, ఈ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది, ఎన్నికల సామగ్రి నిర్వహణ పై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయడంతో పాటు, కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, వెలుతురు, మరుగుదొడ్లు, ర్యాంపులు, పారిశుద్యం వంటి కనీస సదుపాయాలు ఉండేలా పరిశీలించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా ప్రణాళిక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి జోన్‌లో ఎన్నికల ఏర్పాట్ల పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, చేపట్టాల్సిన పనులు, బాధ్యత వహించే అధికారులు, పూర్తి చేయాల్సిన గడువులను నిర్దేశిస్తూ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ అదనపు కమిషనర్ డివి రమణమూర్తికి ఆదేశించారు. ఈ సమీక్షలో జీవీఎంసీ సిటీ ప్లానర్, సహాయ పట్టణ ప్రణాళిక అధికారులు, డిపిఓ నాగార్జున, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, జోనల్ పర్యవేక్షకులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు హనుమంతు నాయుడు
- మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ నందు జరిగిన అయ్యన్న భాస్కర్ రెడ్డి కుమారుడు డా. మదన్ మోహన్ రెడ్డి వెడ్స్ డా. హరిప్రియ ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు....

వీరి వెంట,కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు....

# గద్వాలలో పట్టపగలే చోరీ.. టీచర్ ఇంట్లో దొంగతనం



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఒగద్వాల పట్టణంలోని 2వ వార్డులో టీచర్ దంపతుల ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి తిరిగి వచ్చే సరికి తాళం విరిగి ఉండటాన్ని గుర్తించిన బాధితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

చోరీలో బంగారం, నగదు అపహరణకు గురైనట్లు సమాచారం. తొలుత 5 తులాల బంగారం, 2.50 లక్షల నగదు పోయినట్లు చెప్పిన బాధితులు.. అనంతరం 4 తులాల బంగారం, 25 వేల నగదు మాత్రమే పోయినట్లు తెలిపారు.

సమాచారం అందుకున్న గద్వాల్ సీఐ టంగుటూరి శ్రీనివాస్, పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్ ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, విచారణ అనంతరం చోరీకి గురైన సొత్తు పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు.

# స్పందనకు వందనం...

**స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్. మరియు వార్డు కౌన్సిలర్ రామలింగేశ్వర కాంబ్లే**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలో రాయచూరు వెళ్లే ప్రధాన రహదారిపై నిన్న కురిసిన వర్షానికి భారీగా నీరు నిలిచి చెరువులు తలపిస్తుంది అని అలాగే వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారని సోషల్ మీడియాలో వార్త పెట్టడం జరిగింది.

అట్టి వార్తకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ మరియు 9వ,వార్డు కౌన్సిలర్ రామలింగేశ్వర కాంబ్లే అక్కడున్నట్టు వంటి నీటిని తొలగించి వాహనదారులకు, మరియు ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరి చేయడం జరిగింది.


లిపట్టణ ప్రజలు 9 వ వార్డ్ ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ కు మరియు 9 వ వార్డు కౌన్సిలర్ రామలింగేశ్వర కాంబ్లే కు ధన్యవాదములు తెలిపారు

# మానవత్వం చాటుకున్న సీఐ శ్రీనివాసులు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఫ్లైఓవర్‌పై ఫిట్స్ (మూర్ఛ) వచ్చిన ఒక వ్యక్తికి సీఐ శ్రీనివాసులు సహాయం చేశారు. గద్వాల్ పట్టణంలోని ఫ్లైఓవర్‌పై బైక్‌పై వెళ్తున్న ఒక వ్యక్తికి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చాయి. స్థానికులు దీనిని గమనించి, అతన్ని సురక్షితంగా రోడ్డు పక్కన కూర్చోబెట్టారు.

అదే మార్గంలో వెళ్తున్న సీఐ శ్రీనివాసులు పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. ఆయన స్వయంగా ఆ వ్యక్తి చేతి నుండి బైక్ తాళాలను తీసుకుని భద్రపరిచారు. ఆ వ్యక్తి కోలుకుని లేచిన తర్వాత, జాగ్రత్తగా వెళ్లాలని సూచించి అతన్ని పంపించివేశారు.




# ఓటీటీకి వచ్చేశాడు!

ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 తమ తమిళ విభాగంలో సరికొత్త కంటెంట్ స్లేట్‌ను అధికారికంగా ప్రకటించింది. కొత్త సిరీస్‌లు, రియాలిటీ షోలు, చిత్రాలతో కూడిన ఈ లైనప్‌లో విజయ్ నటించిన 'జననాయగన్' ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రాన్ని నాలుగు దక్షిణాది భాషల్లో డిజిటల్ వేదికగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు సంస్థ తెలిపింది.

## నాలుగు భాషల్లో స్ట్రీమింగ్


హెచ్ వినోద్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా ఆగస్టు 21 నుంచి తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ ఆడియోలతో జీ5లో స్ట్రీమింగ్ కానుంది. రాజకీయ రంగ ప్రవేశం నేపథ్యంలో విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో ఈ డిజిటల్ విడుదలకు దక్షిణాది సినీవర్గాల్లో మంచి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ చిత్రంలో అన్యాయాలు, అవినీతికి వ్యతిరేకంగా పోరాడే 'వెట్రి కొండన్' అనే మాజీ పోలీస్ అధికారిగా విజయ్ కనిపించనున్నారు. బాబీ డియోల్, పూజా హెగ్డే, మమితా బైజు, ప్రకాష్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రియమణి, నాజర్, నరైన్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

# తమిళ డైరెక్టర్‌తో వరుణ్ నెక్ట్స్ ప్రాజెక్టు



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ రీసెంట్‌గా 'కొరియన్ కనకరాజు' చిత్రంతో సాలిడ్ హిట్ అందుకున్నాడు. ఇక ఈ బూస్ట్‌తో ఆయన తన నెక్ట్స్ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలో ప్రముఖ తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కాంబినేషన్‌లో ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తెరకెక్కించేందుకు ఆయన సిద్ధమవుతున్నాడు. ఈ కాంబోలో రాబోయే సినిమా తన వయసుకు తగినట్టుండే ఒక విభిన్నమైన ప్రేమకథగా ఉండబోతుందని వరుణ్ తేజ్ తెలిపారు. కార్తీక్ సుబ్బరాజు మార్క్ శైలికి భిన్నంగా, ఇది చాలా కొత్త కోణంలో సాగే లవ్ స్టోరీగా ఉండబోతోందని ఆయన ఇటీవల తెలిపారు. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో పేరుగాంచిన కార్తీక్ సుబ్బరాజు, వరుణ్ తేజ్‌ను ఈ కొత్త తరహా ప్రేమకథలో ఎలా చూపించబోతున్నాడనే దానిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

హాట్ స్టార్!





# 'టాక్సిక్'.. హైలెవెల్ హైప్



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కించిన భారీ యాక్షన్ చిత్రమే 'టాక్సిక్'. యష్ నుంచి ఎన్నో ఏళ్ళ తర్వాత వస్తున్న సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని మేకర్స్ పాన్ వరల్డ్ లెవెల్లో ప్లాన్ చేస్తుండగా ఈ సినిమా రిలీజ్ హైప్ బుక్ మై షోలో అయితే తారా స్థాయిలో ఉంది.

లేటెస్ట్‌గా ఈ సినిమా బుక్ మై షోలో 1 మిలియన్ ఇంట్రెస్ట్‌లను నమోదు చేసి ఇండియన్ సినిమా దగ్గర రేర్ ఫీట్ సెట్ చేసిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. దీనితో ఆన్‌లైన్‌లో హైప్ బాగానే ఉంది అనుకోవచ్చు కానీ రియాలిటీకి వస్తే మాత్రం అంత రేంజ్‌లో ఎక్కడా కనిపించడం లేదు. ముందుఉన్నంత ఎగ్జైట్‌మెంట్ పాన్ ఇండియా మార్కెట్‌లో టాక్సిక్‌కి లోపించింది అని చెప్పక తప్పదు. సో వీటిని బ్రేక్ చేసి ఊహించని ఓపెనింగ్స్‌ని సినిమా సెట్ చేస్తుందో లేదో తెలియాలంటే.. 26 వరకు ఆగాల్సిందే.

# 'ఇరుముడి'కి సాలిడ్ ఓపెనింగ్స్




రవితేజ కథానాయకుడిగా నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద సాలిడ్ ఓపెనింగ్స్‌తో దూసుకుపోతోంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన కేంద్రాలైన హైదరాబాద్, విశాఖపట్నంలలో అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ జోరుగా కనిపిస్తోంది. ప్రముఖ సింగిల్ స్క్రీన్స్‌తో పాటు మల్టీప్లెక్స్‌లలోనూ టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. హైదరాబాద్ నగరంలోని ప్రధాన సింగిల్ స్క్రీన్లు, మల్టీప్లెక్స్‌లలో 'ఇరుముడి' ప్రదర్శనలకు విశేష ఆదరణ దక్కుతోంది. విమల్ 70 ఎంఎం (5/5 షోలు), ఏషియన్ అల్లు సినిమాస్ (5/5), ఏఎంబీ సినిమాస్ (7/7), ట్రిపుల్ ఏ సినిమాస్ (5/5), ఆర్ట్ సినిమాస్ (5/5), సాయిరాం (5/5), శ్రీరాములు (5/5), భ్రమరాంబ (3/3), అర్జున్ 70 ఎంఎం (2/2)లలో దాదాపు అన్ని షోలు హౌస్‌ఫుల్స్, ఫాస్ట్ ఫిల్లింగ్స్ నమోదు చేశాయి.

వైజాగ్‌లోనూ జోరుగా బుకింగ్స్
విశాఖపట్నంలోనూ ఈ చిత్రానికి ప్రేక్షకులనుంచి మంచి రెస్పాన్స్ కనిపిస్తోంది. కామేశ్వరి థియేటర్‌లో ఉదయం 7:30 గంటల షో ఇప్పటికే హౌస్‌ఫుల్ కాగా, సాయంత్రం 6:15 గంటల షో దాదాపు నిండిపోయింది. మధ్యాహ్నం 2:30, రాత్రి 9:45 గంటల షోలు వేగంగా భర్తీ అవుతున్నాయి. మరోవైపు శరత్ ఈఎంఎస్ హౌస్‌ఫుల్ కాగా, ప్రముఖ జగదాంబ (4/4 షోలు), శ్రీకన్య (4/4 షోలు)లలో టికెట్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి.

# జపాన్‌లో 'మిరాయ్' సెన్సేషన్

తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' థియేట్రికల్ విడుదలకు ముందే జపాన్‌లో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. ఆగస్టు 21న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదలవుతున్న ఈ చిత్రం, తొలి రోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రికార్డుస్థాయి వసూళ్లను సాధిస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. జపాన్‌లో డే-1 అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా అత్యధిక బుకింగ్స్ సాధించిన టాప్ 10 భారతీయ చిత్రాల జాబితాలో 'మిరాయ్' ఇప్పటికే చోటు దక్కించుకోవడం విశేషం.



సల్మాన్ ఖాన్ 'టైగర్ జిందా హై', ఎస్ఎస్ రాజమౌళి 'బాహుబలి-2' సరసన నిలిచేందుకు ఈ చిత్రం వేగంగా దూసుకుపోతోంది. జపాన్‌లో తొలి రోజు అడ్వాన్స్ బుకింగ్స్‌పరంగా టాప్ 10లో నిలిచిన అతికొద్ది తెలుగు చిత్రాల్లో ఒకటిగా 'మిరాయ్' ఘనత సాధించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రానికి సంబంధించిన సీక్వెల్ పనులు కూడా ప్రస్తుతం వేగంగా జరుగుతుండగా, జపాన్ బాక్సాఫీస్ వద్ద ఈ అడ్వాన్స్ ట్రెండ్ భారీవసూళ్లుగా మారే అవకాశం ఉందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



# 'అనుపమకు హ్యాట్సాఫ్ చెప్పాలి'

అనుపమ పరమేశ్వరన్ ఇటీవల తన వ్యక్తిగత జీవితం, మాజీ ప్రియుడివల్ల ఎదుర్కొన్న మానసిక క్షోభను బయట పెట్టిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చకు దారితీశాయి. ఈ విషయంపై తాజాగా నటి అదితి శంకర్ స్పందించారు. అనుపమ ధైర్యాన్ని, నిజాయతీని ఆమె ప్రశంసించారు. అదితి నటించిన 'వన్స్‌మోర్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ అంశంపై మాట్లాడారు. "అనుపమ ఇంటర్వ్యూ చూశాను. ఆమె కామెంట్స్‌పై ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉండొచ్చు. కానీ, ఆమె ఎదుర్కొన్న ఇబ్బందిని ధైర్యంగా పంచుకున్నందుకు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఆమె మాటల్లో నిజాయతీ ఉంది" అని అదితి పేర్కొన్నారు. ఎవరినీ నిందించడం, కించపరచడం అనుపమ ఉద్దేశం కాదని అదితి అభిప్రాయపడ్డారు. ఆమె పంచుకున్న అనుభవం అవగాహన కలిగించేలా ఉందన్నారు. చాలామంది పురుషులు, మహిళలు తీవ్రమైన మానసిక ఘర్షణలతో కూడిన బంధాల్లో ఉంటున్నారని.. తాము ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో కూడా అర్థం చేసుకోలేకపోతున్నారని అదితి వివరించారు.

అనుపమలా ఓపెన్‌గా మాట్లాడటం వల్ల అలాంటి వారికి కూడా ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. మాజీ బాయ్ ఫ్రెండ్ పేరును ప్రస్తావించకుండా అనుపమ తన వ్యక్తిగత జీవితంపై ఇటీవల మాట్లాడారు. అతడి ప్రవర్తనవల్ల ఒక నటిగా, మహిళగా తనను తాను నిందించుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లపాటు ఆ బంధంలో నరకం చూశానని చెప్పారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా అభిమానులు ఆమెకు ధైర్యం చెబుతూ పోస్టులు పెడుతున్నారు.